నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 357 | ఆదివారం, 24 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-

C2 వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

call:8499902860

## గ్రీన్ ఎనర్జీకి రెడ్ ఫ్లాగ్



- పెట్టుబడులపై ఆసక్తి చూపని తెలంగాణ
- సర్కార్ వైఖరితో కంపెనీలు వెనుకడుగు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ఇంధన రంగంలో దేశ బలోపేతమే లక్ష్యం
- హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన 'రెనర్జైన్ 2026' సదస్సు

2



## ఆధ్యాత్మిక నగరికి మరిన్ని హంగులు

4

యాదాద్రి అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం
₹99.55 కోట్లతో ఆలయ అనుబంధ పనులు
శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
కంచికామకోటి పీఠాధిపతితో కలిసి పర్యటన
వేద విజ్ఞాన పరివ్యాప్తికి ప్రత్యేక పాఠశాల



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో సంప్రదాయ వేద విద్యను బోధించే గురుకులం ఏర్పాటవ్వనుంది. ₹43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయనగరి లేఅవుట్ వద్ద 15ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నటు వంటి వేద పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. మొత్తంగా ₹100 కోట్లతో చేపట్టే పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారంచుట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. ₹99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఈ భూమిపూజలో పాల్గొన్నారు.

## 'రాంకీ'పై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

- ★జవహర్ నగర్ డంప్ యార్డు సందర్శన
- ★మరోసారి సమావేశం.. సీఎంకు సమగ్ర నివేదిక
- ★నిబంధనలను తుంగలో తొక్కిన రాంకీ : ఎంపీ ఈటల



**వాస్తవ తెలంగాణ** జవహర్ నగర్ డంప్ యార్డ్ పై గురువారం నిర్వహించిన అఖిల పక్షం సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు డంప్‌యార్డ్‌ను సందర్శించారు. అనంతరం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ప్లాంట్ వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రామ్‌కీ సంస్థ అనుసరిస్తున్న వ్యర్థాల నిర్వహణ విధానాలు, కాలుష్య నియంత్రణ చర్యలపై చర్చించి వివరాలు తెలుసుకున్నారు. జవహర్ నగర్ ప్రాంతంలో నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన ఎస్టీపీ ప్లాంట్ సక్రమంగా పనిచేయకపోవడంపై ప్రజా ప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజల అభివృద్ధికి వినియోగిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని సూచించారు.

## గల్ఫ్‌లో ఉన్న వారి ఓట్లు పోకుండా చూస్తాం

### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా కలుస్తాం



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** సర్ పేరుతో గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ వారి ఓట్లు పోకుండా చూస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. బీఆర్ఎస్ తరఫున నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) సహకారంతో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడుతామని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో పార్టీ సమీక్ష సమావేశాన్ని శుక్రవారం హైదరాబాద్ కేటీఆర్ నిర్వహించారు. పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఆయన దిశా నిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం, సర్ అంశాలపైన పలు సూచనలు చేశారు. నియోజకవర్గాల వారీగా కేటీఆర్‌కు పార్టీ నాయకులు వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన తెలంగాణ బిడ్డల ఓటు హక్కును కాపాడేందుకు పార్టీ తరఫున ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రంలో జరుగుతున్న సర్ విషయంలో లక్షలాది మంది తెలంగాణ ఎన్ఆర్ఐల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నదని అన్నారు. ఈ విషయంలో గల్ఫ్ బాట పట్టిన తెలంగాణ బిడ్డల ఓటు హక్కులు తొలగించకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని పార్టీ తరఫున కలుస్తామని వివరించారు. పార్టీ ప్రతినిధి బృందాన్ని, ఎమ్మెల్యేలు, ఎంపీల బృందాన్ని ఢిల్లీకి పంపనున్నట్టు చెప్పారు. సర్ కోసం నియమించిన బీఎల్ఏల ద్వారా గల్ఫ్ లోని తెలంగాణ బిడ్డల ఓటు హక్కును కాపాడేందుకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వారికి కేటాయించిన బూత్ పరిధిలో గల్ఫ్ ఎన్ఆర్ఐల వివరాలు సేకరించి వారి ఓటు హక్కును ఎన్నికల కమిషన్ తొలగించకుండా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. సర్ పేరుతో ఒక్క పౌరుడి ఓటు హక్కు తొలగించకుండా చూడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, మోసాల వల్ల అనేక వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామనీ, రానున్న ఎన్నికల నాటికి తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ పూర్తిగా స్వీప్ చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, పార్టీ సీనియర్ నేత సురేష్ రెడ్డితో పాటు జిల్లా సభ్యత్వ నమోదు ప్రధాన కార్యదర్శి గంగాధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ పరిశ్రమలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

- దానివల్ల స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయి
- పెట్టుబడి, ముడిసరుకు, మానవ వనరులు, మార్కెటింగ్‌పై దృష్టి పెట్టాలి
- కర్నాటక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ సదస్సులో ఎఫ్ఎస్ఎమ్ఈ జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సూక్ష్మ పరిశ్రమలపై దృష్టి పెడితే ఎక్కడికక్కడ స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎఫ్ఎస్ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి చెప్పారు. భారతదేశంలో 98 శాతం సూక్ష్మ పరిశ్రమలే ఉన్నాయన్నారు. అందువల్ల కేంద్రంలో సూక్ష్మ పరిశ్రమల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని కోరారు. వాటితోపాటే చిన్న, మధ్య తరహా పరిశ్రమలనూ అభివృద్ధి చేయాలన్నారు. ఈ పరిశ్రమలన్నీ పెట్టుబడి, ముడిసరుకులు, మానవ వనరుల కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని వివరించారు. శుక్రవారంనాడిక్కడి తుముకూరులో కర్నాటక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆ రాష్ట్ర హోం శాఖ మంత్రి డాక్టర్ జీ పరమేశ్వర ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఏపీకే రెడ్డి మాట్లాడారు. ఎమ్ఎస్ఎమ్ఈ రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనీ, సమగ్రవృద్ధి, ఉపాధి కల్పన, నూతన ఆవిష్కరణలకు ఇదే ప్రధాన వేదిక అని చెప్పారు. ప్రస్తుతం యుద్ధం కారణంగా దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందనీ, దీనివల్ల ఎమ్ఎస్ఎమ్ఈ రంగం తీవ్రంగా నష్టపోతున్నదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఫౌండ్రీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సిరామిక్స్ తయారీదారులు



తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారనీ, అనేక పరిశ్రమలు మూసివేతలను ఎదుర్కొంటున్నాయని వివరించారు. పారిశ్రామిక ప్రగతికి తిరుపతిలోని శ్రీసిటీ రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. 8,500 ఎకరాల్లో ఏర్పాటైన శ్రీసిటీలో 230కి పైగా కంపెనీలు, 31 జపనీస్ సంస్థలు ఏర్పాటయ్యాయనీ, దీనివల్ల ఇక్కడ 65 వేలమంది ఉద్యోగులకు ఉపాధి లభిస్తున్నదని వివరించారు. అలాంటి శ్రీసిటీతో ఎఫ్ఎస్ఎమ్ఈ భాగస్వామ్యమైందనీ, నైపుణ్య శిక్షణ, వెండర్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ బదిలీ, ప్రదర్శనల కోసం ఒప్పందాలు జరిగాయని వివరించారు. దీనిలో భాగంగానే రౌతుసురమల వద్ద ఒక ఎస్ఎమ్ఈ పార్క్‌ను స్థాపించడానికి కృషి జరుగుతున్నదని తెలిపారు. 500 ఎకరాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిందనీ, వరదయ్యపాలెం మండలం, కాదూరు గ్రామం వద్ద 507.68 ఎకరాల భూమిని గుర్తించారన్నారు. ఇది శ్రీ సిటీకి 17.5 కి.మీ, చెన్నై సీ పోర్ట్‌కు 79.6 కి.మీ, రేణిగుంట విమానాశ్రయానికి 68 కి.మీ దూరంలో ఉందన్నారు. ఐదేండ్లలో ప్రతిపాదిత పెట్టుబడి రూ. 2,000 కోట్లుకాగా, 23వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు 150 మంది పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపించారనీ, 70 దరఖాస్తులు ఇప్పటికే వచ్చాయని తెలిపారు. త్వరలో తెలంగాణలో కూడా శ్రీసిటీ సహకారం, మోడల్‌లో ఎఫ్ఎస్ఎమ్ఈ పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తుందనీ, దీనికోసం సీఎం ఏ రేవంత్‌రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలుస్తామన్నారు. ఈ సందర్భంగా కర్నాటక హోం మంత్రికి ఎఫ్ఎస్ఎమ్ఈ పారిశ్రామిక ప్రతిపాదనలను అందచేశారు. సదస్సుకు హాజరైన పలువురు పారిశ్రామికవేత్తలు నూతన పారిశ్రామిక పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సదస్సులో కర్నాటక స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బీఆర్ గణేశ్‌రావు, నింగన్న ఎస్ బిరదార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

- ★రాష్ట్ర వృద్ధి రేటు 10.7 శాతం
- ★దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- ★పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- ★విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు

2

# మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం




**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ప్రకటించారు. ఇందుకోసం ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని అన్నారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం అద్వితీయ విషయమని వివరించారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని అన్నారు. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు, అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయమని చెప్పారు. రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో మరింత సానుకూల దృక్పథంతో బ్యాంకులు ముందుకు రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై ప్రభుత్వం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని తెలిపారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రపంచమంతా పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారిస్తోందన్నారు. అందులో భాగంగా ప్రజాప్రభుత్వం కూడా సౌరశక్తి విభాగంలో స్థిరమైన ప్రగతి సాధిస్తోందని తెలిపారు. సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, ఇతర పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు బ్యాంకులు చురుగ్గా రుణ సహాయం అందించాలని భట్టి సూచించారు. సామాజిక భద్రత, బీమా పథకాల పరిధిలోకి రాష్ట్ర ప్రజలను తీసుకురావాలన్నారు. బ్యాంకులు కేవలం డబ్బు డిపాజిట్ చేసే, రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలుగానే కాకుండా, రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని ఉపముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజల డబ్బు అంతా బ్యాంకులకే చేరుతుంది, కాబట్టి ఆ నిధులను ఏయే రంగాల అభివృద్ధికి రుణాలుగా ఇస్తున్నామనేది చాలా ముఖ్యమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి, ఉపాధికి ఏ రంగం ఎక్కువగా దోహదపడుతుందో ఆలోచించి బ్యాంకులు వ్యూహాత్మకంగా రుణాలు అందించాలన్నారు.

**స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పెంపు**

2047 ఆర్థిక సంవత్సరం నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ ప్రస్తుత వృద్ధి రేటు చూస్తుంటే ఇది కచ్చితంగా సాధ్యమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశ సగటు వృద్ధి రేటు 8.2 శాతం ఉంటే, తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతంతో దూసుకుపోతోందని చెప్పారు. దేశ సగటు తలసరి ఆదాయం రూ.2.1 లక్షలుగా ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని ప్రకటించారు. ప్రజాప్రభుత్వం మూసీ నది పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం అత్యంత వేగంగా పూర్తి చేయడం కూడా ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించుకుని ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సేవా రంగంలో అధిక అవకాశాలు ఉంటాయని చెప్పారు మహిళా ఆర్థిక సాధికారత కోసం రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు వివరించారు. ఈ సంవత్సరం హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణ పంపిణీపై యుద్ధప్రాతిపదికన దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ నగరం మహిళలకు వ్యాపార రంగంలో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఇస్తోందని చెప్పారు. నగరంలోని మురికివాడల్లోని యువ మహిళా పారిశ్రామికవేత్తలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో త్వరలోనే అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లను తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ వంటి వివిధ రంగాలను డిజైన్ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యమని వివరించారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వం... పాలకుల నిర్లక్ష్యం..

- జంట నగరంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం చూడతరమా...!
- వెంటనే మరమ్మత్తులు చేపట్టాలనీ డిమాండ్
- సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది ఏర్పాటు చేయాలి
- స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు
- కుల రాజ్యాధికార పార్టీ కూటమి పొలిట్ బ్యూరో సభ్యుడు వడ్డే ఎల్లయ్య



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ మే 23:** సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న 1969 తెలంగాణ అమరవీరుల స్తూపం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై దయనీయ స్థితిలో ఉందని కుల రాజ్యాధికార పార్టీ కూటమి పొలిట్ బ్యూరో సభ్యుడు వడ్డే ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో



ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇటీవల పొలిట్ బ్యూరో సభ్యులు బి.ఎన్. జాంబావ, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, ముక్క ప్రభాకర్ మాదిగ, బద్దుల అఖిల్ చంద్ర కలిసి సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారని తెలిపారు. స్తూపం చుట్టూ సరైన నిర్వహణ లేకపోవడం, మరమ్మత్తులు అవసరమైన పరిస్థితి ఉండటం పట్ల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. జూన్ 2వ తేదీలోపు ప్రభుత్వం స్పందించి స్తూపానికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, ప్రాంగణంలో శాశ్వత భద్రతా సిబ్బందిని నియమించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని వడ్డే ఎల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకుడు బొమ్మల మైసయ్య, ప్రచార కార్యదర్శి ఆకుల పెంటయ్య, మాల మహా రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు కొంగర నరహరి, ప్రధాన కార్యదర్శి నీరుడి శ్రీనివాస్, వడ్డేర రాజ్యాధికార పార్టీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీకి.. రెడ్ ఫ్లాగ్

## పెట్టుబడులపై ఆసక్తి చూపని తెలంగాణ

- సర్కార్ వైఖరితో కంపెనీలు వెనుకడుగు
- కాంగ్రెస్ ప్రభుత్వం పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ఇంధన రంగంలో దేశ బలోపేతమే లక్ష్యం
- హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన 'రెనర్జెన్-2026' సదస్సు

**వాస్తవ తెలంగాణ**

తెలంగాణలో రూ.10 వేల కోట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు పెట్టడానికి కేంద్ర సంస్థలు సిద్ధమయ్యాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వం ఆ పెట్టుబడులపై అనాసక్తత చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వేలాది కోట్ల పెట్టుబడులు వస్తుంటే సర్కార్ సరైనరీతిలో స్పందించడం లేదని విమర్శించారు. మాదాపూర్ నాలెడ్జ్ సిటీలోని 'ది కోరమ్' వేదికగా 'నేషనల్ ఫోరమ్ రెంగీ' ఆధ్వర్యంలో శనివారం జరిగిన రెనర్జెన్2026" సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లీన్ ఎనర్జీ, స్టార్టప్స్, ఇంధన పాలసీలపై దేశవ్యాప్తంగా ప్రతినిధులతో లీడర్‌షిప్ ఫోరమ్ నిర్వహించారు. ఈ సదస్సుకు ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. పీఎం సూర్యఘర్ యోజన, ఎనర్జీ పాలసీపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలపరిస్థితులు, రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయంసమృద్ధిగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక పకడ్బందీ బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతోందని తెలిపారు. సమాజంలో సాంప్రదాయేతర ఇంధన వనరులపై అవగాహన పెంచేందుకు చొరవ చూపిన 'రెంగీ' సంస్థ వ్యవస్థాపకుడు ఆకుల మణికంఠ ప్రయత్నాన్ని మంత్రి అభినందించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సంక్షోభం నుంచి బయట పడేందుకు సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని సూచించారు. దేశ ప్రజలకు విద్యుత్ సోలార్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం 70 శాతం వరకు రాయితీలు ఇస్తోందని వ్యాఖ్యానించారు.



## కొత్త కంపెనీల రాక శుభసూచకం

గ్రీన్ ఎనర్జీ కోసం కొత్త కంపెనీలు హైదరాబాద్‌కి రావడం శుభసూచకమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కోల్ ద్వారా 73శాతం పవర్ వస్తోందని వివరించారు. గ్రీన్ ఎనర్జీ కోసం అందరం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇంధన రంగంలో భారత్ స్వయంసమృద్ధి దిశగా వెళ్తుందని చెప్పుకొచ్చారు. దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నా.. ఎక్కడా కరెంట్ కొరత లేదని ప్రస్తావించారు. యూపీఏ హయాంలో పవర్ గ్రిడ్ కుప్పకూలిందని.. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి పౌరుడు ఇంధన ఉత్పత్తిదారుడిగా మారాలని పిలుపునిచ్చారు.

## తప్పులు మీరు చేసి నిందలు మాపై వేయడం సరికాదు



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజీపల్లి ఎనిమిదో వార్డు కౌన్సిలర్ భర్త అరికెల సురేష్ తప్పు తాను చేసి నిందలు తమపై వేయడం సరైన పద్ధతి కాదని గ్రామస్తులు మైలారం భీమా, చిరుమని సురేష్, శాగ అశోక్ హెచ్చరించారు. శనివారం మైలారం భీమా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 8వ వార్డు కౌన్సిలర్ సంధ్య భర్త అరకెల సురేష్ తానే కౌన్సిలర్ అన్న భ్రమలో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఈమధ్య ఓ క్రషర్ వద్ద కు వెళ్లి యజమాన్యంపై దురుసుగా ప్రవర్తించి డబ్బులు డిమాండ్ చేస్తే యజమాన్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దానికి తనపై పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఇదంతా చేస్తున్నార అనడం సిగ్గుచేయడానికి విమర్శించారు. ఏ ఆధారాలు లేకుండా కేసులు నమోదు కావని తప్పులు మీరు చేసి నిందలు మాపై మోపితే తగదన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సరైన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. పర్వేద వీరాస్వామి, ఎండీ ఖాజా, చిరుమని చంద్రయ్య చిట్ల మహేష్, చిరుమని శ్యామ్ బాబు, చిట్లగిరి, చిరుమని జనార్దన్,కొండా లక్ష్మణ్, చిరుమని అభిమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల పరిశీలన





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాప్ ప్రాంగణంలో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలన నిర్వహించారు. సర్వే నెంబర్ 198 పరిధిలోని ప్రభుత్వ భూమిలో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ పరమేశంకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా శనివారం చైర్మన్ కుమార్ గౌడ్, తహసిల్దార్ పరమేశం, కమిషనర్ దశరథ్ కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిస్థితులు, అందుబాటు అంశాలపై చర్చించారు. తహసిల్దార్ పరమేశం మాట్లాడుతూ అతి త్వరలో పూర్తి స్థాయి సర్వే నిర్వహించి అనుకూలమైన స్థలాన్ని మున్సిపాలిటీకి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్న జాతరకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు బ్రదర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం మల్లన్న తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు అడుగడుగునా ఇబ్బందులే

## కల్లాల వద్దే కునారుల్లుతున్న వరి ధాన్యం..









**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 23** టార్పాలిన్లు కూడా ఇవ్వని దుస్థితిలో ప్రభుత్వం.. తన చేతగానితనాన్ని ఒప్పుకొని మంత్రి దామోదర రాజీనామా చేయాలి... మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి.. వడ్ల కొనుగోళ్లలో వైఫల్యానికి వ్యతిరేకంగా చౌటకూరు లో రైతుల మహా పాదయాత్ర.. అన్నదాతల నిరసనకు సంపూర్ణ మద్దతు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందని, వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఘోరంగా విఫలమైందని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా చౌటకూరు మండలంలో కాంగ్రెస్ సర్కార్ ధాన్యం కొనుగోలులో ఘోరంగా విఫలమైందని ఆరోపిస్తూ సుల్తాన్‌పూర్ గ్రామం నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రైతులు చేపట్టిన పాదయాత్రకు ఆయన హాజరై, రైతులకు తన పూర్తి మద్దతును ప్రకటించి పాదయాత్రలో కలిసి నడిచారు. అనంతరం నిర్వహించిన ధర్నాలో మఠం బిక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వంపై, స్థానిక యంత్రాంగంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అన్నదాతల కష్టాలు వర్ణనాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు లేక కల్లాల వద్దే నెలల తరబడి పేరుకొని పోయిన పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ధ్వజమెత్తారు. వర్షాకాలం దగ్గరలో ఉందని దానికి తోడు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్న కనీసం ధాన్యం తడవకుండా ఉండేందుకు టార్పాలిన్లు కూడా అందించలేని దుస్థితిలో స్థానిక యంత్రాంగం ఉండటం సిగ్గు చేటన్నారు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారులను నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్కు పాలన చేత కావడం లేదని, ముఖ్యంగా రైతుల కష్టాలు అస్సలు పట్టడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా వేయరని, యూరియా ఇవ్వరని, వరి ధాన్యం కొనుగోలు చేయరని ఎద్దేవా చేశారు. రైతులను అప్పుల పాలు చేస్తూ నిలువునా ముంచుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. తన సొంత నియోజకవర్గంలో వడ్ల కొనుగోలులో విఫలమైన మంత్రి దామోదర రాజనర్సింహ బాధ్యత వహించి తన పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. తూకాలు సక్రమంగా నిర్వహించి, దళారుల దోపిడీని అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను ఎలాంటి తరుగు లేకుండా వెంటనే మద్దతు ధరతో సేకరించాలని కోరారు. అధికారులు స్పందించి వడ్ల కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన చేపట్టకపోతే రాబోయే రోజుల్లో రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రైతాంగం సిద్ధంగా ఉందంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం..

## సకలం లో వడ్లు కొనుగోలు చేయాలి.. ఎంఆర్ఓ కు బిజెపి వినతి..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా కీసర డివిజన్ బిజెపి అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ మరియు నాగారం డివిజన్ బిజెపి అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు రైతులకు సరైన న్యాయం చేయాలని, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరుతూ కీసర మండల ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరైన మద్దతు ఇవ్వకుండా, పండించిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల ద్వారా కోట్లాది మంది రైతులను ఆదుకుంటూ భరోసా కల్పిస్తున్నదని పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు బీమా పథకాలను నీరుగార్చి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులకు తక్షణ సహాయం అందించి, పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి , మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, కొలిచలిమి కృష్ణ, చిందం నాగేష్, దొబ్బల శ్రీశైలం, నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏనుగు మహేందర్ రెడ్డి, మాధవ్ రావు, ఎలసాని నాగరాజు యాదవ్, రామారం గిరి గౌడ్ , అశోక్ చారి మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక నగరికి మరిన్ని హంగులు

## యాదాద్రి అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

- ₹99.55 కోట్లతో ఆలయ అనుబంధ పనులు
- శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కంచికామకోటి పీఠాధిపతితో కలిసి పర్యటన
- వేద విజ్ఞాన పరివ్యాప్తికి ప్రత్యేక పాఠశాల

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో సంప్రదాయ వేద విద్యను బోధించే గురుకులం ఏర్పాటవ్వనుంది. ₹43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయనగరి లేఅవుట్ వద్ద 15ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నటువంటి వేద పాఠశాల భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశనివారం శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. మొత్తంగా రూ.100 కోట్లతో చేపట్టే పనులకు రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్నపలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భూమిపూజలో పాల్గొన్నారు.



### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా 99.55 కోట్ల రూపాయలతో చేపట్టే పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ.43.80 కోట్లతో అత్యాధునిక వసతులతో వేద పాఠశాల నిర్మాణం. రూ.43.12 కోట్లతో భక్తులు, దీక్షాపరుల వసతి కోసం ప్రత్యేక సదనాలు, కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ కోసం రూ.9.87 కోట్లతో మండప నిర్మాణం, వైకుంఠ ద్వారం నుండి కొండపైకి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రూ.1.41 కోట్లతో పైకప్పు నిర్మాణం పనులు చేపట్టనున్నారు. అలాగే రథశాల వైపు ఉన్న మాడవీధులకు రూ.1.35 కోట్లతో మెట్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ఆధ్యాత్మిక, అభివృద్ధి కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, యాదాద్రిని మరింత ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదపడనున్నాయి.

### వేదవిజ్ఞాన పరివ్యాప్తికి ప్రత్యేక పాఠశాల

తిరుమల తరహాలో యాదగిరిగుట్ట ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేయడంలో భాగంగా వేదవిజ్ఞాన పరివ్యాప్తికి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకమైన వేదపాఠశాల నెలకొల్పాలని సంకల్పించారు. దానిలో భాగంగా స్వామివారు కొలువైన యాదగిరికొండకు అభిముఖంగా ఉన్న పెదగుట్ట టెంపుల్‌సిటీ లేఅవుట్ వద్ద 15ఎకరాల విస్తీర్ణంలో వేద పాఠశాలను నిర్మించనున్నారు. రూ.43.80కోట్ల అంచనా వ్యయంతో వేదపాఠశాల భవన సముదాయం నిర్మించనున్నారు. ఈ నిర్మాణానికి యాదగిరిగుట్ట దేవస్థానం కేవలం రూ.5కోట్లు కేటాయిస్తుండగా, మిగతా నిధులు దేవాదాయ శాఖకు చెందిన సర్వశ్రేయోనిధి(సీజీఎఫ్) నుంచి నిధులు సమకూర్చుతున్నారు. ఆశ్రమ గురుకుల విద్యా బోధనా పద్ధతిలో 300 మంది విద్యార్థులకు, వేద బోధన అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి అవసరమైన వసతులు ఏర్పాటు కానున్నాయి. సువిశాల బోధనా మందిరాలు, సమావేశ మందిరం, వసతి భవనాలు, భోజనం సిద్ధం చేయడానికి సువిశాలమైన వంటగది, హోమాలు, యాగాలకు ప్రత్యేక శాలలతోపాటు గోశాలను నిర్మించనున్నారు.

### వేదాల అభ్యసనానికి..

వేద పాఠశాలలో చేరే విద్యార్థులకు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలతో పాటు.. ఆగమ శాస్త్రాలను కూడా బోధిస్తారు. ఇది తెలంగాణలోనే కాకుండా దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వేదపాఠశాలగా నిలవనుంది. వచ్చే రెండేళ్లలో వేదపాఠశాల నిర్మాణం పూర్తిచేసి తరగతులు ప్రారంభించనున్నారు. దీంతో పాటు రూ.1.41 కోట్లతో మెట్లమార్గానికి పైకప్పు, రూ.1.44 కోట్లతో మాడ వీధులకు మెట్లు, రూ.43.5 కోట్లతో దీక్షాపరుల మండలం పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వేదపాఠశాలలో కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో బోధన చేపట్టనున్నారు. రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదంతో పాటు ఆగమ శాస్త్రాన్ని అధ్యయనం చేసేందుకు వీలు కల్పించి విద్యార్థులకు పట్టాలు అందించనున్నారు. కాగా, ఈరోజు ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. వారంతా రేవంత్ తో అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు.



## సీఎం పర్యటనలో గందరగోళం..!

- 15 నిమిషాల పాటు చాపర్‌లోనే సీఎం, మంత్రులు
- అధికార యంత్రాంగంపై సచివాలయం సీరియస్

**యాదాద్రి, ఆంధ్రప్రభ ప్రతినిధి :** యాదాద్రి పర్యటనకు వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమంలో అధికార యంత్రాంగం తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సీఎం పర్యటన వంటి అత్యంత ప్రాధాన్య కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం సమన్వయ లోపం బహిర్గతం కావడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముందుగా ఖరారు చేసిన షెడ్యూల్ ప్రకారం సీఎం హెలికాప్టర్ కొండ కింద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో దిగాల్సి ఉండగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు అక్కడే సీఎం రాక కోసం వేచిచూశారు. అయితే చివరి క్షణంలో అనూహ్యంగా సీఎం చాపర్ టెంపుల్ సిటీపైన ఉన్న పెద్దగుట్ట హెలిపాడ్‌లో ల్యాండ్ అయింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం అనంతరం వేద పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి నేరుగా పెద్దగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు అక్కడ ఎటువంటి స్వాగత ఏర్పాట్లు లేకపోవడం గమనార్హంగా మారింది.

### ప్రోటోకాల్ విషయంలో నిర్లక్ష్యం ఎలా?

హెలిపాడ్ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో ముఖ్యమంత్రి, మంత్రులు దాదాపు 15 నిమిషాల పాటు చాపర్‌లోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. సీఎం రాకపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ స్థానిక కలెక్టరేట్, పోలీస్ యంత్రాంగం సమయానికి స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. అనంతరం సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన హెలిపాడ్‌కు చేరుకున్నప్పటికీ అప్పటికే పరిస్థితి గందరగోళంగా మారినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి పర్యటనలో చోటుచేసుకున్న ఈ పరిణామంపై సచివాలయ వర్గాలు సీరియస్‌గా స్పందించినట్లు సమాచారం. సీఎం భద్రత, ప్రోటోకాల్ విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ఎలా జరిగిందనే అంశంపై ఉన్నతస్థాయిలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో యాదాద్రి జిల్లా అధికార యంత్రాంగం పనితీరుపై రాజకీయ, అధికార వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది.

# లింగదీక్షలు అందజేస్తున్న శ్రీశైల జగద్గురు ఇష్టలింగ పూజలో పాల్గొన్న చిన్నారి గంధం నాగధృతి





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కూకట్పల్లిలో శ్రీశైల జగద్గురు వారిసాన్నిధ్యంలో నిర్వహించిన ఇష్టలింగ పూజ కార్యక్రమంలో రెండేళ్ల చిన్నారి గంధం నాగధృతి భక్తిశ్రద్ధలతో పాల్గొంది ఈ సందర్భంగా జగద్గురువారు భక్తులకు లింగదీక్షలు అందజేస్తూ శైవ సంప్రదాయ విశిష్టతను వివరించారు.చిన్న వయస్సులోనే ఆధ్యాత్మిక భావనతో ఇష్టలింగ పూజలో పాల్గొన్న నాగధృతిని జగద్గురు వారు ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు చిన్నారి భక్తిని అభినందిస్తూ సనాతన ధర్మ విలువలను చిన్ననాటి నుంచే పిల్లలకు పరిచయం చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు ఈ సందర్భంగా చిన్నారి గంధం నాగధృతికి జగద్గురు వారి ఆశీస్సులు లభించగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృప కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమం భక్తి పారవశ్యంతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలిండియా వీరశైవ మహాసభ ఉపాధ్యక్షురాలు గంధం అమరావతి సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారులు అన్మిశెట్టి జయప్రకాశ్ యువజన నాయకులు గంధం శ్రవణ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

# అభివృద్ధి లో మాకు సాటిరారు.,నిధులు తెచ్చింది మేమే... అభివృద్ధి చేసింది మేమే.

## -ఏఎస్ రావునగర్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో రోడ్ల అభివృద్ధి కోసం రూ. 40 లక్షల నిధులు మంజూరు చేయించింది తామేనని డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కాలనీ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా కాలనీ గురించి పట్టించుకోని నాయకులు ప్రస్తుతం మంజూరైన నిధులను తామే మంజూరు చేయించామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో కార్పొరేటర్ గా పనిచేసి అనేక అవినీతి అక్రమాలు చేసినందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ గా డివిజన్ పరిధిలోని అన్నీ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేసినట్లు తెలిపారు. డివిజన్ సమస్యల పరిష్కారం కోసం ఏనాడు కనీసం అధికారులను కూడా వారు కలవలేదన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఏఎస్ రావు నగర్ డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని తెలిపారు. బృందావన్ కాలనీ రోడ్ల అభివృద్ధి విషయంలో కాలనీవాసుల తో చర్చించి అధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించిన విషయం కాలనీవాసులకు తెలుసని అన్నారు. నిజా నిజాలు ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ రహీం, కాలనీ వాసులు సీతారాంరెడ్డి, శ్రీనివాసరావు, బాలిశెట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఫిన్ సెంటర్‌లో చట్నీ వివాదం -- యజమానిపై కత్తితో దాడి చేసిన వ్యక్తి

## పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన -- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**పేట్ బషీరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....**
పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కె పి ఎన్ ఫ్రెష్ ఎదురుగా జై భవాని టిఫిన్ సెంటర్ వద్ద జరిగిన చిన్న వివాదం ఘర్షణకు దారితీసి, కత్తితో దాడి వరకు వెళ్లిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రామేశ్వర్ శివాజీ సఖరే అనే వ్యక్తి నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌లో, గత నాలుగు సంవత్సరాలుగా పార్ధమేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. తేదీ 23.05.2026న ఉదయం సుమారు 09.30 గంటల సమయంలో షాప్‌లో ఒక కస్టమర్ టిఫిన్ తీసుకునేందుకు వచ్చాడు. ఈ క్రమంలో అదనపు చట్నీ విషయంలో పార్ధమేశ్‌తో కస్టమర్‌కు వాగ్వాదం చోటుచేసుకుంది. మాటలతో మొదలైన గొడవ శారీరక దాడికి దారితీయగా, కస్టమర్ పార్ధమేశ్‌పై చేయి చేసుకున్నాడు. వివాదాన్ని అదుపులోకి తెచ్చేందుకు షాప్ యజమాని ఇద్దరినీ సముదాయించి పరిస్థితిని సద్దుమణిగేలా ప్రయత్నించారు. అయితే ఆ వ్యక్తి అక్కడితో ఆగకుండా, పక్కనే ఉన్న ఉల్లిపాయలు, కూరగాయలు కోసే కత్తిని తీసుకుని పార్ధమేశ్‌పై దాడికి యత్నించాడు. మధ్యలో యజమాని అడ్డుకునే ప్రయత్నం చేయగా, అతనిపైనా కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.





ఈ ఘటనలో దాడికి పాల్పడిన వ్యక్తిని గోషామహల్ హరీష్ గా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై టిఫిన్ సెంటర్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# మేడ్చల్ భూకుంభకోణం వెనుక భారీ అవినీతి నెట్వర్క్

**కేవలం కొందరి అరెస్టుతో సరిపెట్టొద్దు -- ఏసీబీ సమగ్ర దర్యాప్తు చేయాలి: సీపీఐ డిమాండ్**

**రెవెన్యూతో పాటు మున్సిపల్, జలమండలి, విద్యుత్ శాఖల పాత్రపై కూడా విచారణ జరపాలి: జిల్లా కార్యదర్శి ఉమామహేష్ విజ్ఞప్తి**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మేడ్చల్ జిల్లాలో వెలుగుచూసిన వంద కోట్ల రూపాయల భూ అక్రమాల కేసు వెనుక విస్తృత అవినీతి నెట్‌వర్క్ ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఆరోపించారు. ఈ కేసుపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సమగ్ర దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ అరెస్టు నేపథ్యంలో ఈ కేసు మరింత తీవ్రతను సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు. కేవలం కొందరు అధికారులను అరెస్టు చేయడంతో కేసును ముగిస్తే వాస్తవాలు బయటకు రావని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ భూములు పెద్దఎత్తున అక్రమాలకు గురయ్యాయని ఉమామహేష్ ఆరోపించారు. ఇది వ్యక్తిగత చర్యల ఫలితం కాకుండా, వ్యవస్థాగత అవినీతికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ భూ కుంభకోణంలో రెవెన్యూ శాఖతో పాటు మున్సిపల్, జలమండలి, విద్యుత్ శాఖల అధికారుల పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా గతంలో పనిచేసిన కొందరు జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఏసీబీ పరిగణనలోకి తీసుకుని లోతుగా విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు."కొంతమంది అరెస్టులతోనే కేసును ముగిస్తే సరిపోదు. ఈ అవినీతి వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను వెలికితీసినప్పుడే ప్రభుత్వ భూములకు నిజమైన రక్షణ కలుగుతుంది" అని ఉమామహేష్ స్పష్టం చేశారు. సమగ్ర దర్యాప్తు ద్వారానే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి మే 23 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి సమస్యల పరిష్కారం కోసం టి పి సి సి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సచివాలయంలో శనివారం కలిశారు. మంత్రికి పూల మొక్క ఇచ్చి శాలువాతో సన్మానించారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని వసంత నగర్ పరిధి (సర్వే నెంబర్లు 145, 163) ఐడిపిఎల్ వర్కర్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీలోని ఇళ్లు గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్ చేయడం లేదని గత సంవత్సర కాలంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల నిర్మాణానికి అనుమతులు సైతం అధికారులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు .ఈ కారణంగా స్థానికులు గత 40 ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న ప్రస్తుతం పర్మిషన్లు ఇవ్వకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు .దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తాను స్వయంగా అధికారులతో మాట్లాడి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే కృష్ణారావు




**కూకట్ పల్లి 23(వాస్తవ తెలంగాణ )** ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్లు చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై వారికి సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణంలోనూ సెంట్రింగ్ కార్మికుల కష్టం ఎంతో విలువైనదని.. నిర్మాణ దశలో వారికి ఏదైనా అపాయం జరిగిన వారి కుటుంబానికి భరోసా ఇచ్చేలా బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని.. అలాగే నిర్మాణ సామాగ్రిని ఎవరైనా దొంగిలించిన ఎడల ఎవరూ కొనకూడదన్న గట్టి నిబంధనలు ప్రభుత్వం తీసుకురావాలని.. వారికి కూడా గుర్తింపు కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ఈ విషయమై బిఆర్ఎస్ పార్టీ అధినేత.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ,అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను తెలియ పరుస్తామని మరియు అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తామని తెలిపారు.. ప్రభుత్వం వీరి యొక్క ఆవేదన అర్థం చేసుకొని వారికి తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా విన్నవించరు.

# వాసవిక్లబ్ సామాజిక సేవా కార్యమం.. వేసవి దహార్తిని తీర్చేందుకు మజ్జిక, మంచినీరు పంపిణీ..




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** శనివారం వాసవి క్లబ్ రైసింగ్ . డా,, ఏ ఎస్ రావు నాగర్ తరపున కప్రా, కాల్ పబ్లిక్ స్కూల్ ఎదురు గా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సుమారుగా 5 వేల మందికి వాటర్ బాటిల్స్ మరియు బట్టర్ మిల్క్ పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము ప్రెసిడెంట్ పెద్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టుకి చైర్మన్గా రవ్వ ఈశ్వరరావు, గజ్జల రమేష్ మరియు సభ్యులందరూ పూర్తి సహకారం తో ఈ సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా చేయడం జరిగింది అని అద్యక్షులు, చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రం జయప్రదం చేయుటకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.పెద్ది శ్రీనివాస్ అధ్యక్షులు. వరగంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, చంద్రగిరి తరకేశ్వర్ కోశాధికారి ?మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ భూముల సందర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్



**కూకట్ పల్లి మే 23 (వాస్తవ తెలంగాణ )**కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఆచార్య వినోబాభావే పురం (ఏవీబీపురం)తో పాటు భూదాన్ బోర్డుకు సంబంధించిన స్థలాలను శనివారం మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు స్థానిక ప్రజలతో కలిసి ఎంపీ కి భూదాన్ భూముల సమస్యలను వివరించారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ భూదాన్ బోర్డుకు సంబంధించిన భూములను పేద, మధ్యతరగతి ప్రజలకు అమ్మి డబ్బులు వసూలు చేశారని, ఇప్పుడు ఆ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే సమయంలో అవి ఐడిపిఎల్‌కు చెందిన భూములని చెబుతూ ఐడిపిఎల్ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లించి మోసపోయామనరు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కూకట్‌పల్లిలో సుమారు 26.6 ఎకరాల భూదాన్ భూమి ఉందని, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని చెప్పి తప్పుడు హామీలు ఇచ్చారని ఆరోపించారు. ఈ సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి డబ్బులు తీసుకుని ప్రజలను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక దళితులు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉన్నా ప్రభుత్వాలు జోక్యం చేసుకుని పేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోకిల సీఐ ని సన్మానించిన శంకర్ పల్లి ఏఎంసి మాజీ చైర్మన్ రాజు నాయక్..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ని శనివారం శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సభావత్ రాజు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సిఐ ని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతాలు కాపాడడానికి ప్రతి ఒక్క ప్రజా నాయకులు సహకరించాలని కోరారు.

## ఘనంగా ఎస్ ఎల్ వి బ్యాడ్మింటన్ లో ప్రారంభమైన వికారాబాద్ జిల్లా స్థాయి పోటీలు




**కూకట్ పల్లి మే 23 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి ఎస్ ఎల్ వి బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్న జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వికారాబాద్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 530 మంది క్రీడాకారులతో జోష్ గా ప్రారంభమైన జిల్లా స్థాయి పోటీలు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రావు, వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్‌తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వికారాబాద్ జిల్లా నుంచి రికార్డు స్థాయిలో క్రీడాకారులు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనడం హర్షణీయమన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అభివృద్ధికి అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్, కార్యదర్శి యు.వి.ఎన్. బాబు, సభ్యులు సుబ్బారెడ్డి, విజయ్‌కుమార్, పీవీఎల్ కుమార్, ఏ.వి. రమణా రెడ్డిలు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే అకాడమీ నిర్వాహకులు, చీఫ్ కోచ్ జయంత్, ఎం. రామరాజు, సాయితేజలను అసోసియేషన్ ప్రత్యేకంగా అభినందించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ, ప్రోత్సాహం అందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సమిష్టి కృషి ఫలితంగానే ఈ ఏడాది ఏకంగా 530 మంది క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ స్థాయిలో పాల్గొనడం వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడ పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ యువ క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు.


## సెంట్రింగ్ కార్మికులకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి మే 23 (వాస్తవ తెలంగాణ )** హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కార్మికులు, గుత్తేదారుల అసోసియేషన్ సభ్యులు కు మద్దతు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి న్యాయపరమైన డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న 31 రూపాయల రేటును 51 రూపాయలకు పెంచాలని, కార్మికుల కుటుంబాల భద్రత దృష్ట్యా 10 లక్షల నుండి 20 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం పెంచాలని, అలాగే కార్మిక సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ,తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శ్రమజీవుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని, అలాంటి కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరియు తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకుమాను లక్ష్మణ్ రావు , కొల్లా శంకర్, బోగాదివెంకటేశ్వరావు, వేముల మహేష్ , పోలెబోయిన శ్రీనివాస్ , మాధవ్ రావు, బడే విశ్వేశ్వర్ రావు, చిట్టిబాబు మరియు జనసైనికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్రాగునీరు వేల లీటర్ల చొప్పున డ్రైనేజీ పాలు పట్టించుకోని అధికారులు

### రహదారిపై నిలిచిన నీటితో నిత్యం ప్రమాదాలు.. తక్షణమే స్పందించాలని కాలనీవాసుల డిమాండ్!





**జగద్గిరిగుట్ట, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో తీవ్ర నిర్లక్ష్యం నీడలా వెంటాడుతోంది. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో, యోగ పాఠశాల కాంపౌండ్ వాల్ పక్కన ఉన్న మంజీరా త్రాగునీటి ప్రధాన పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. గత కొన్ని రోజులుగా ఈ లీకేజీ నిరంతరాయంగా కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చెరువును తలపిస్తున్న రహదారులు..**

లీకైన మంజీరా నీరు పరశురామ ఆలయం పక్కగా, సీతారామాంజనేయ ఆలయం ముందు గుండా పోలాల బస్తీ రోడ్డు వరకు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రహదారంతా జలమయమై, బురదమయంగా మారింది. నిత్యం వాహనాలతో బిజీగా ఉండే ఈ ప్రాంతం ప్రస్తుతం పూర్తిగా జారుడు స్వభావాన్ని సంతరించుకుంది. వాహనదారుల అవస్థలు.. రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో పాదచారులు నడవడానికి జంకుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బ్రేకులు వేస్తే స్కిడ్ అయి కిందపడుతున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నిత్యం రాకపోకలు సాగించే కాలనీవాసులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.

**ఒకవైపు చుక్క నీటికి కరవు.. మరోవైపు వేల లీటర్ల వృథా!**

ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిపోవడంతో నగరంలో త్రాగునీటి ఎద్దడి స్పష్టంగా కనిపిస్తోంది. అనేక బస్తీల్లో ప్రజలు చుక్క నీటి కోసం మైళ్ల దూరం నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో, ఎంతో ప్రతిష్టాత్మకమైన మంజీరా శుద్ధి చేసిన త్రాగునీరు వేల లీటర్ల చొప్పున డ్రైనేజీ పాలు కావడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం**

''పైప్‌లైన్ లీకేజీ విషయమై జలమండలి అధికారులకు, స్థానిక సిబ్బందికి పలుమార్లు లిఖితపూర్వకంగా, ఫోన్ల ద్వారా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది" అని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారుల ఈ ఉదాసీన వైఖరి బస్తీ ప్రజల పట్ల వారికున్న బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతోందని మండిపడుతున్నారు.

**ఉద్యమిస్తాం జాగ్రత్త..!**

ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో కాలనీవాసులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బస్తీ ప్రజలు హెచ్చరించారు.

## సెంట్రింగ్ కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ మద్దతు

### ధర్నా చౌక్‌లో 'సెంట్రింగ్ పని బంద్'కు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంఘీభావం

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** భవన నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నగరంలోని ఇందిరాపార్క్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద ఆధ్వర్యంలో నిర్వహించిన "సెంట్రింగ్ పని బంద్" ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, నిర్మాణ రంగంలో శ్రమిస్తున్న సెంట్రింగ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికులందరికీ కార్మిక శాఖ ద్వారా శాశ్వత గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అలాగే 55 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.3 వేల వృద్ధాప్య పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. శ్రమజీవులైన కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లో నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలని, నిర్మాణ పనుల సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న నష్టపరిహారాన్ని రూ.20 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ బోర్డుతో సంబంధం లేకపోయినా, ప్రమాదం జరిగినప్పుడు




పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా నష్టపరిహారం చెల్లించే విధానాన్ని తీసుకురావాలని సూచించారు. భవన నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలు పెరిగిపోవడంపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. దొంగిలించిన సెంట్రింగ్ సామగ్రిని కొనుగోలు చేస్తున్న స్క్రాప్ దుకాణాలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైల్వే మెటీరియల్‌కు ఉన్నట్లే సెంట్రింగ్ సామగ్రికి ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ తీసుకువచ్చి దొంగతనాలను అరికట్టాలని సూచించారు. శారీరక శ్రమతో కూడిన ఈ వృత్తిలో కార్మికులకు విశ్రాంతి అవసరమని పేర్కొంటూ, ప్రతి అమావాస్యను అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం జీవో జారీ చేసి కార్మిక శాఖ, పోలీస్ శాఖల ద్వారా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పీ. కృష్ణ, కార్యదర్శి ఎండీ చాంద్ పాషా, చైర్మన్ ఎస్. పరశురాం రెడ్డి తదితరులు పాల్గొని కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జై దుర్గ భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట వేణుగోపాల్, షాపూర్‌నగర్ జోన్ అధ్యక్షుడు మక్బుల్, దుండిగల్ జోన్ అధ్యక్షుడు సదానందం, ఉపాధ్యక్షులు సిహెచ్ సత్తిబాబు, కుంటి వీరేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి ఎం. వీరేష్, నాయకులు శివశంకర్, శ్రీనివాస్‌లతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ జోన్ల కార్మిక సంఘాల ప్రతినిధులు, వేలాది మంది సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో 'ఫస్ట్ క్రై స్మార్ట్ బీస్' ప్రీ స్కూల్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫస్ట్ క్రై స్మార్ట్ బీస్" ప్రీ స్కూల్ మరియు డే కేర్ సెంటర్‌ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఘనంగా ప్రారంభించారు. రంజిత్ గౌడ్ పాలమాకుల, సుమ బండారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విద్యాసంస్థ చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు భద్రతాయుతమైన డే కేర్ సేవలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రీ స్కూల్ విద్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక విలువలు పెంపొందించేలా విద్యా సంస్థలు పని చేయాలని సూచించారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నాణ్యమైన బోధన అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జోనల్ మేనేజర్ రవి, అకాడమిక్ మేనేజర్ కళ్యాణి, ఆపరేషన్ హెడ్ శ్రీనివాస్, పవన్, సెంటర్ మేనేజర్లు శ్వేత కోగంటి, ప్రసన్న లక్ష్మి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ఆగం రాజు, మాజీ కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, కార్పొరేటర్లు రవికిరణ్, బాలాజీ నాయక్, చందు ముదిరాజ్, కో-ఆప్షన్ సభ్యులు సలీం, సతీష్, నాయకులు వేణు గౌడ్, బొబ్బ శ్రీనివాస్, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికి రూ.1.50 లక్షల విరాళం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిజిఆర్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి శనివారం రూ. 1.50 లక్షల విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులను నగదును అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా సమాజ ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. నల్లపోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రగతికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురభి కుమార్ గౌడ్ మాజీ వార్డు సభ్యులు వినోద్ గౌడ్, రమేష్అప్ప, సుదర్శన్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ఆశన్న గారి మల్లమ్మ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. కష్ట సమయంలో అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వార్డు కౌన్సిలర్ రమేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతరకు చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు బ్రదర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం మల్లన్న తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# బాలాజీనగర్ లో యువతి మిస్సింగ్ కేసు నమోదు..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుదారుడు అలకంటి రఘుపతి ఏ రాజు, తండ్రి రాములు, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి: మేస్త్రీ, కులం: మాల, నివాసం: హెచ్.నెం.16-79/90, సంతోష్ నగర్, బాలాజీనగర్, కాప్రా మండలం, మేడ్చల్ జిల్లా, తన కుమార్తె అలకంటి సునీత, వయస్సు 21 సంవత్సరాలు, సిద్ధిపేటలో పీజీ చదువుతున్నదీ, 22.05.2026 తేదీన తాను మరియు తన భార్య పనికి వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్నదని తెలిపినాడు. సాయంత్రం సుమారు 18:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూడగా తన కుమార్తె కనిపించలేదని తెలిపినాడు. అనంతరం మొబైల్ నెం. 9553464254 నుండి ఫోన్ చేసి తాను నిజాంపేట్‌లో ఉన్నానని చెప్పి కాల్ కట్ చేసినదని, తిరిగి పలుమార్లు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినదని తెలిపినాడు. తన కుమార్తెతో తరచుగా ఫోన్‌లో మాట్లాడుచుండే పర్వతాలు అనే వ్యక్తిపై అనుమానం ఉన్నదని తెలిపి, తగు చర్యలు తీసుకోవలసిందిగా ఫిర్యాదు దారుడు తెలిపాడు అని పోలీస్ అధికారులు తెలిపారు.

# ఉప్పల్ శేషసాయి నగర్‌లో రూ.64 లక్షలతో అభివృద్ధి పనులు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి త్వరలో సీసీ రోడ్ల పనులు కూడా ప్రారంభం





**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే ఈరోజు శనివారం శేషసాయి నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజిత గారు రూ. 64 లక్షల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.

**రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:** "శేషసాయి నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఇక ఉండదు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కాగానే తొందరలోనే రూ. 64 లక్షలతో సీసీ రోడ్ల పనులు కూడా పూర్తి చేస్తాం. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని అధికారులకు స్పష్టం చేశాం. ఉప్పల్‌లో ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం" అని అన్నారు. కాలనీ వాసులు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న రజిత కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో: శేషసాయి నగర్ కాలనీ అధ్యక్షులు అచ్చన శ్రీనివాస్ , నర్సయ్య, రాకేష్ నాయక్, మోహన్ రెడ్డి , వెంకటేశ్వరరావు , నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , పవన్ కుమార్, సల్ల ప్రభాకర్ రెడ్డి, పూజారి హనుమంతు, వేణుగోపాల్ రెడ్డి, విప్లవ రెడ్డి, హనుమంతు, చారి, నవీన్, వంక మాధవ, శ్రావణి, వంశీ, మౌనిక, అనుష, భాస్కర్, తుమ్మల దేవేందర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో ఫుట్ పాత్ 'ఆక్రమణల'పై ఉక్కుపాదం!

## ఉషా ముళ్లపూడి--రామ్‌కీ రోడ్డులో మున్సిపల్ సిబ్బంది భారీ డ్రైవ్.. జేసీబీలతో ఆక్రమ నిర్మాణాల కూల్చివేత







**గాజులరామారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** రహదారుల ఆక్రమణదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజులరామారం పరిధిలోని ప్రధాన రహదారిపై శనివారం భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు స్వయంగా రంగంలోకి దిగి ఈ ముమ్మర రక్షణ చర్యలను పర్యవేక్షించారు.

**జేసీబీలతో రంగంలోకి..**

ఉషా ముళ్లపూడి ఆసుపత్రి రోడ్డు నుంచి రామ్‌కీ అపార్ట్‌మెంట్స్ వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అనధికారిక కట్టడాలపై అధికారులు నిఘా పెట్టారు. రహదారిని ఇరుకుగా మారుస్తూ ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు, తోపుడు బండ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన తాత్కాలిక షెడ్లను మున్సిపల్ సిబ్బంది జేసీబీల సహాయంతో తొలగించారు.

**ట్రాఫిక్ కష్టాలు.. పాదచారుల ఇబ్బందులు**

"ఈ మార్గంలో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతోంది. దానికి తోడు ఇరువైపులా వెలిసిన ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు జఠిలమవుతున్నాయి. నడవడానికి ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో పాదచారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రోడ్డుపై నడవాల్సి వస్తోంది. వరుస ప్రమాదాల నేపథ్యంలోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం అని మున్సిపల్ అధికారులు తెలిపారు.

**మళ్లీ ఆక్రమిస్తే జప్తు తప్పదు: డిప్యూటీ కమిషనర్ హెచ్చరిక**

ఆక్రమణల తొలగింపు అనంతరం డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడుతూ రహదారులను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ప్రజా రవాణా వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా మళ్లీ రోడ్లపైకి వస్తే కేవలం హెచ్చరికలతో వదిలిపెట్టబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి వ్యాపార సామగ్రిని పూర్తిగా జప్తు చేస్తామని స్పష్టం చేశారు. నగర రవాణా వ్యవస్థ సజావుగా సాగడానికి, ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్క వ్యాపారి మున్సిపల్ నిబంధనలను పాటించాలని, నగర శ్రేయస్సు కోసం అధికారులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు, మున్సిపల్ రక్షణ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగారం రాంపల్లి డబుల్ బెడ్ ఇళ్లలో పలపై ముప్పు శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ, పరిష్కారానికి కృషి..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న డంపింగ్ యార్డ్ సమస్య, స్ట్రీట్ లైట్లు లేకపోవడం, ఎస్టీపీ, మౌలిక వసతుల కొరత తదితర అంశాలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ముప్పు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజేటి వేణుగోపాల్, బ్లాక్ చైర్మన్‌లు, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవతో లాల్ బజార్ మార్కెట్ ట్రాఫిక్ సమస్యకు సామరస్య పరిష్కారం



**వాస్తవ తెలంగాణా కంటోన్మెంట్ డైలీ న్యూస్ /.** తిరుమలగిరి లాల్ బజార్ మార్కెట్‌లో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చొరవ తీసుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిసి వ్యాపారులు చేసిన విజ్ఞప్తి మేరకు ట్రాఫిక్ ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు వ్యాపారస్తులతో చర్చించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ అంతరాయం రాకుండా, అలాగే తరతరాలుగా కొనసాగుతున్న వ్యాపారుల జీవనాధారానికి భంగం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెరిగిన ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అధికారులకు పూర్తిగా సహకరిస్తూ వ్యాపారాలు కొనసాగించాలని ఎమ్మెల్యే వ్యాపారస్తులకు సూచించారు. ఎమ్మెల్యే చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి శంకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మురళీ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ప్రజల క్షేమం, వ్యాపారుల అభివృద్ధి రెండూ సమానమేనని, సామరస్యంతోనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రగతి నగర్‌లో అతి ఘనంగా ప్రారంభమైన "శ్రీ బాల త్రిపుర సుందరి మొబైల్స్"



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రగతి నగర్ 3 మంకీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ బాల త్రిపుర సుందరి మొబైల్స్" షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుళ్లపల్లి సత్యనారాయణ, గుళ్లపల్లి నాగమల్లేశ్వరరావు, గుళ్లపల్లి టాగూర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ స్టోర్‌ను నిజాంపేట్ అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్ల దివాకర్, కడియాల ఇందిరా, నన్నపనేని యశోదాదేవి, గూడూరు మురళీకృష్ణ, మేడ శ్రీనివాసరావు, పర్వతిని అంజనేయ వర్మ, అన్నె రమణ, సురేంద్ర కుమార్, యుగంధర్ రెడ్డి, జగ్గా మధుసూదన్, మహమ్మద్ రఫత్, షేక్ బికిన్ షా, వెనిగళ్ల వినయ్ కుమార్, సందిరెడ్డి హరిబాబు, దాసరి మహేష్ కుమార్, శ్రీకర చిరంజీవి, అల్లాడి మహేష్ గుప్తా, బొల్లు ప్రకాష్, రమేష్, గంగిరెడ్డి ఆదిరెడ్డి, బిట్టు చౌదరి, అనిల్ చౌదరి, పులివర్తి మధుబాబు, కొడాలి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల సర్కిల్‌లో సెన్సస్ పనుల పురోగతిపై సమీక్ష

**ప్రజల సహకారంతో సర్వేను విజయవంతం చేయాలని అధికారుల పిలుపు**

**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** జీడిమెట్ల సర్కిల్-55





కార్యాలయంలో శుక్రవారం సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సెన్సస్ చార్జ్ ఆఫీసర్, డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ అధ్యక్షత వహించారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో కొనసాగుతున్న సెన్సస్ హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పురోగతిని సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా శంకర్ సింగ్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియ దేశ అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పని చేసి ప్రతి ఇంటి వివరాలను గడువులోగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి కుటుంబం సెన్సస్ సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారంతోనే సర్వే విజయవంతంగా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. సూపర్‌వైజర్లు తమ పరిధిలో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెన్సస్ నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ స్టేషన్లో కుందన్ పల్లి లో నకిలీ పత్రాలతో ప్లాట్ విక్రయం మోసం తో కూడినా కేసు నమోదు..

## -ప్లాట్ల కొనుగోలులో జాగ్రత్తలు అవసరం.. కీసర పోలీసులు.

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుదారు టి.ఎన్. నాగేష్, నివాసం సఫిల్‌గూడ, మల్కాజిగిరి ఇచ్చిన పిర్యాదు ప్రకారం తాను 27.12.2012న కొనుగోలు చేసిన కుందన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 161/పి భూమిపై అభివృద్ధి మరియు విక్రయాల కోసం సింగిరెడ్డి రాజిరెడ్డి, సూర్వి వెంకటేష్ గౌడ్‌లతో ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, వారు మరియు వారి సహచరులు గుర్రాల కృష్ణారెడ్డి, దాసరి మధుసూదన్ రెడ్డి, ఏజెంట్ సురేందర్ రెడ్డి కలిసి ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించి, 28.03.2023న తప్పుడు అగ్రిమెంట్ ఆఫ్ సెల్ సృష్టించి మూడో వ్యక్తి హక్కులు కల్పించేందుకు ప్రయత్నించారని, అనంతరం "ఎస్ఆర్ డెవల్పరస్" పేరుతో (టి జి రేరా)లో అక్రమంగా ప్రాజెక్ట్ నమోదు చేసి, తన సంతకాలను నకిలీగా ఉపయోగించి పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా, జి ఎస్ టి నమోదు తదితర పత్రాలు రూపొందించారని, భూమి గోడలపై అదే పేరుతో ప్రచారం చేసి ప్రాజెక్ట్ పేరు మార్చేందుకు రూ.50 లక్షలు డిమాండ్ చేశారని,



తాను సహకరించకపోతే చంపి భూమిలో పాతిపెడతామని బెదిరించారని ఆరోపిస్తూ, నకిలీ పత్రాల సృష్టి, మోసం, అక్రమ రిజిస్ట్రేషన్లు మరియు ప్రాణహానీ బెదిరింపులపై సంబంధిత నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఇట్టి పిర్యదుపై కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినది. ఇట్టి కేసు దర్యాప్తులో బాగంగా నిందితులు ఎస్ఆర్ దేవలపర్స్" పేరుతో అనుమతి లేకుండా ప్రాజెక్టు నిర్వహణ చేపట్టినట్లు, ఫిర్యాదుదారి సంతకాలను నకిలీగా తయారు చేసి (టి జి రేరా)వద్ద ప్రాజెక్టును నమోదు చేసినట్లు, ఫిర్యాదుదారి పాన్ కార్డు ఫోటోను దుర్వినియోగం చేసినట్లు, బ్యాంకు ఖాతాలు తెరిచి ఆర్థిక లావాదేవీలు నిర్వహించినట్లు, అలాగే తప్పుడు అగ్రిమెంట్లు సృష్టించడం, మూడో వ్యక్తులకు హక్కులు కల్పించే ప్రయత్నాలు చేయడం, ఫిర్యాదుదారుని బెదిరించడం, రూ.50 లక్షలు డిమాండ్ చేయడం వంటి అంశాలు సాక్ష్యాలు సేకరించిన తరువాత కీసర పోలీస్ శనివారం తేది: 23.05.2026 న ప్రధాన నిందితులు 1 సింగిరెడ్డి రాజిరెడ్డి, 2 గుర్రాల కృష్ణారెడ్డి మరియు ూ3 బండి రెడ్డి సురేందర్ రెడ్డి ని అదుపులోకి తీసుకొని విచారించగా వారు చేసిన నేరాన్ని అంగీకరించినారు. ఈ కేసులో అరెస్ట్ చేసిన 1 సింగిరెడ్డి రాజిరెడ్డి, 2 గుర్రాల కృష్ణారెడ్డి మరియు 3 బండి రెడ్డి సురేందర్ రెడ్డి లను కోర్టు లొ హాజరు పరచిరు అని (ఏ ఆంజనేయులు) ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కీసర పి యస్, మల్కాజ్గిరి. అధికారులు తెలిపారు.

# డీసీపీ రితీరాజ్ (ఐపీఎస్) ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

## పోలీస్ సిబ్బంది నుంచి విశేష స్పందన బాలానగర్‌లో భారీ ఉచిత వైద్య శిబిరం -- 157 మంది పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** సమాజ రక్షణలో నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానసిక, శారీరక ఒత్తిడిని ఎదుర్కొంటున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణపై సైబరాబాద్ పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కూకట్పల్లి డీసీపీ రితీరాజ్ (ఐపీఎస్) ఆధ్వర్యంలో జరిగిన ఈ హెల్త్ క్యాంప్‌కు పోలీస్ సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో కూకట్పల్లి డివిజన్ పరిధిలోని బాలానగర్, కూకట్పల్లి, అల్లాపూర్ ప్రాంతాలకు చెందిన లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 157 మంది సిబ్బందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ "సింధు హాస్పిటల్'' వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో విటమిన్-డి, విటమిన్-బి12, హెచ్‌బిఏ1సీ , హిమోగ్లోబిన్ తదితర కీలక పరీక్షలు చేపట్టారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడి, జీవనశైలి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఈ పరీక్షలు ఉపయోగపడతాయని వైద్యులు తెలిపారు. అనంతరం సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డీసీపీ రితీరాజ్ మాట్లాడుతూ, ''పోలీసు సిబ్బంది నిరంతరం ఒత్తిడితో కూడిన పరిస్థితుల్లో పనిచేస్తుంటారు. అందుకే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో తరచూ ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. ప్రతి పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సమయానికి ఆహారం తీసుకోవడం, యోగా, ధ్యానం వంటి అలవాట్లు దినచర్యలో భాగం చేసుకోవాలి" అని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించిన సింధు హాస్పిటల్ వైద్య బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి, బాలానగర్, అల్లాపూర్ ప్రాంతాల సీఐలు, డీఐలు, ఎస్ఐలు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ డీజీపీ, సిఐ,ఎస్ఐ లకు చెక్రిపురం నాయి బ్రాహ్మణల సత్కారం..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చెక్రిపురం లో తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మద్దికుంట్ల వినోద్ నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో అడిషనల్ డిజిపి వెంకటరమణ మరియు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిఐ భాస్కర్ రెడ్డి మరియు ఎస్సై ల కు శాల్వాలతో సత్కరించి పూల బొకే తో సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా జర్నల్ సెక్రెటరీ కడారి శివ కుమార్ మరియు కోశాధికారి తూముకుంట బాలరాజ్ మరియు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. అడిషనల్ డీజీపీ కి శాలువాతో సన్మానం చేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మద్దికుంట్ల వినోద్ నాయి బ్రాహ్మణ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794